# బ్యాంకు ఖాతాతో ప్రతి ఒక్కరికీ ప్రయోజనం

కొండపాక గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, అదనపు ప్రయోజనాలను పొందాలని కేంద్ర ఆర్థిక శాఖ సేవల విభాగం డిప్యూటీ డైరెక్టర్ రితేశ్ పటేల్, అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాకలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సుకు వారు హాజరై మాట్లాడారు. ఖాతాతో పాటు జీవిత బీమా పథకంలో చేరి సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాయితీ రుణ పథకాలతో జీవితంలో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఖాతాలు సరిగా కొనసాగేలా ఈ-కేవైసీ చేసుకోవాలన్నారు. సైబర్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ఓటీపీ రహస్య సమాచారాన్ని ఎవరితోనూ చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు, 1930కి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. హైదరాబాద్ జోన్ యూనియన్ బ్యాంకు జీఎం కామేశ్వర్‌రావు, ఆర్‌బీఐ, స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ అధికారులు చేతన్ గోరేకర్, శ్రీహరి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు తదితరులు ఉన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న కేంద్ర ఆర్థిక శాఖ సేవల విభాగం డిప్యూటీ డైరెక్టర్ రితేశ్ పటేల్, అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్, జీఎం కామేశ్వరరావు, అధికారులు